మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :365 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 04-06-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ప్రజల వద్దకే భూ పరిపాలన..

### తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం..




భూముల రిజిస్ట్రేషన్‌లో ఇప్పటివరకూ ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. గతంలో ఉన్న ధరణి స్థానంలో నేటి భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. నేటి నుంచి ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళుతుంది. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు అధికారులు. ఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు. దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్ ప్రారంభమయింది. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని నేతలు..భూములు ఆక్రమించుకున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు భూతగాదాలు కూడా పెరిగిపోయాయని.. వాటికి సంబంధించిన వివాదాలు గుట్టుగుట్టలుగా పెండింగ్‌లో పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. అలాగే ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం వల్ల.. ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ ఆరోణపలు వెల్లువెత్తాయి. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా మారింది ధరణి పోర్టల్. అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అన్నట్టుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ నిర్వాహణను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌కి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.ఇక ధరణి పోర్టల్?కి భూభారతి పోర్టల్?కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూభారతిని తీసుకువచ్చామన్న పొంగులేటి వచ్చే ఎన్నికల్లో భూభారతి చట్ట తమ ప్రభుత్వానికి రెఫరెండమని స్పష్టం చేశారు.

**20 వరకు సదస్సులు..**

భూభారతి అమలులో భాగంగా ఈ నెల 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది ప్రభుత్వం. తహసీల్దార్‌తో కూడిన బృందం గ్రామాల్లోకి వెళ్లి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుంది. పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన మండలాల్లో 55 వేల దరఖాస్తులు వస్తే.. అందులో 60శాతానికి పైగా పరిష్కరించామని చెప్తోంది ప్రభుత్వం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతోపాటు సర్వే మ్యాపును జతపరుస్తోంది. రెండు, మూడు నెలల్ల 6వేల మంది సర్వేయర్లను నియమించి.. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామంటోంది.

## జగన్‌కు లోకేష్ సవాల్..!



ఏపీ రాజకీయాల్లో రచ్చకు కారణమవుతున్న ఉర్సా భూముల వ్యవహారంపై పొలిటికల్ ఫైట్ మరింత ముదురుతోంది. అనేక అంశాల్లో అవినీతి జరుగుతోందంటూ కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న వైఎస్ జగన్.. భూముల కేటాయింపు అంశంలోనూ చంద్రబాబు ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉర్సా కంపెనీకి భూములు కేటాయించడాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. విశాఖ లాంటి నగరంలో రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో కానీ.. రూపాయికి మూడు వేల కోట్ల రూపాయిల భూములు ఇస్తున్నారని విమర్శించారు. ఊరు పేరు లేని ఉర్సా కంపెనీ వేల కోట్ల భూములు ఇచ్చి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు.లేటెస్ట్‌గా జగన్ ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి తక్కువ రేటుకు భూములు ఇచ్చినట్టు చేస్తున్న ఆరోపణలు నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఎక్స్ వేదికగా సవాల్ విసిరారు. ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు జగన్ క్షమాపణ చెబితే చాలన్నారు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్‌కు కొత్తేమీ కాదన్నారు. ఇక ఉర్సా కంపెనీకి ఏ ధరకు ప్రభుత్వం భూములు కేటాయించిందనే విషయాలను కూడా వివరించారు లోకేష్. విశాఖలోని ఐటి పార్క్ హిల్ %-% 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించామని స్పష్టం చేశారు. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించామన్నారు. ఉర్సా భూముల విషయంలో వైసీపీ అధినేత పదే పదే విమర్శలు చేస్తుండటంతో.. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది కూటమి సర్కార్. అందుకే ఈ అంశంపై కేవలం కౌంటర్ ఇవ్వడం కాకుండా.. మరోసారి ఈ విషయంలో వైసీపీ విమర్శలు చేయకుండా ఉండేలా ధీటైన జవాబు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకే జగన్ ఆరోపణలు నిజమని నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని లోకేష్ సవాల్ విసిరినట్టు కనిపిస్తోంది. మరి.. లోకేష్ సవాల్‌పై వైసీపీ నుంచి ఎలాంటి రియాక్షన్ ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం సవాల్..



తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ హరీష్‌రావు లకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. రూ. 200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు. కేటీఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు.

## వేములవాడ రాజన్న ఆలయ కోడెల మృతి ఘటనపై ప్రభుత్వం కీలక ఆదేశాలు



హైదరాబాద్: వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీవల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. ఇవాళ(మంగళవారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని

2లో

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం:



హైదరాబాద్, జూన్ 03: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో

## భూ భారతి సర్వేను ప్రారంభించిన మంత్రులు



ఖమ్మం జిల్లా: మధిర నియోజక వర్గం ఎర్రుపాలెం మండలం, ములుగుమాడులో మంగళవారం భూ భారతి సర్వే ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు

## ఈతకు వెళ్లి ముగురు యువకుల గల్లంతు

కామారెడ్డి జిల్లా: నిజాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ లో ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు గల్లంతు అయ్యారు. ఎల్లారెడ్డి మండలం, సోమార్ పేట్‌లో క్రికెట్ ఆడటానికి ఎల్లారెడ్డికి చెందిన యువకులు వెళ్లారు. క్రికెట్ ఆడిన తర్వాత నిజాంసాగర్ నీటిలో స్నానం చేయడానికి స్నేహితులు వెళ్లారు. బ్యాక్‌వాటర్‌లో మునిగి

2లో

# సంపాదకీయం

న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు, కేంద్ర రాష్ట్ర కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ళు, పరిపాలన సంబంధిత నిబంధనల నిర్వహణ... ఇవన్నీ ప్రజలకు తక్షణం పరిష్కారం కావాల్సిన అవసరాలు. ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి, గవర్నర్లకు కాలపరిమితిని సూచిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఇది కొత్త ఆలోచన కాదు. హెూంమంత్రిత్వ శాఖ మార్గదర్శకాల్లోనే ఉంది. హెూంమంత్రిత్వ శాఖే సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ విచారణలో బిల్లుల ఆమోదంపై గడువును నిర్ణయించాలని అన్నది. ?ఇప్పుడు మళ్లీ సుప్రీం తీర్పుపై వివరణ కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించారు. గడువు అవసరాన్ని ప్రభుత్వమే ఒప్పుకున్న తర్వాత మరలా ఆ గడువుకు సంబంధించిన తీర్పు మీదనే సుప్రీంకోర్టుకే 14 రెఫరెన్స్‌లు ఎందుకు? అందుకోసం సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇటూ అటూ లాయర్లు సుదీర్ఘ కాలం నడిపిస్తారు. చివరకు సుప్రీంకోర్టు ఏ నిర్ణయం తీసుకున్నా, “మాకిష్టం లేదు. మేం ఒప్పుకోం,” అనే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉందని రాజ్యాంగంలోనే మనం రాసుకున్నాం. అలాంటప్పుడు ఇదంతా వృథా కాదా? 2024 ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో: “మేము కేవలం హెూం మంత్రిత్వ శాఖ 2016లో జారీ చేసిన మెమొరండమ్ రూపంలోని మార్గదర్శకాలను అనుసరిస్తున్నాం, అవి మూడు నెలల గడువును సూచించాయి” అని పేర్కొంది. అంటే ఈ కాల పరిమితిని మొదట కేంద్ర ప్రభుత్వమే సూచించింది. అటువంటప్పుడు మళ్ళీ సుప్రీంకోర్టు విచారణ అవసరం ఎందుకు?భారత రాష్ట్రపతి దేశ పాలనలో రాజ్యాంగ అత్యున్నత పదవిలో ఉన్నారు. రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓటింగ్ చేస్తారు. దేశవ్యాప్తంగా అత్యంత విశాలమైన ప్రజాతంత్ర ప్రాతినిధ్యం కలిగి ఉంటుంది. అందుకే ఆ పదవికి గౌరవం. గవర్నర్లను రాష్ట్రపతి ద్వారా ప్రధానమంత్రి, మంత్రివర్గ సిఫార్సు మేరకు నియమిస్తారు. ఇది ఎన్నిక కాదు. వారు చేసే ఎంపిక. ఆయా రాష్ట్రాల్లో గవర్నర్లకు అత్యున్నత పరిపాలనాధికారాలు ఉంటాయి. వాటిని దుర్వినియోగం చేయకూడదు. బాధ్యతాయుతంగా పనిచేయాలి. కానీ ఇది జరగటం లేదు. ఇది కేవలం తమిళనాడు సమస్యేకాదు, ఎన్డీయేతర రాష్ట్రాలన్నిటిలోనూ ఈ సమస్య ఉంది. ఆర్టికల్ 200, 201లో కాల పరిమితులు లేకపోవటం తప్పుగా పరిగణించాల్సిన అవసరం లేదు. కానీ పరిపాలనలో సమయానుకూల నిర్ణయాలు కీలకం. గవర్నర్లు ఈ బాధ్యతను విస్మరించరాదు. తాము సంప్రదాయ పరిపాలనా అధికారం కలిగినప్పటికీ, నిర్ణయాలు ఆలస్యం చేయకూడదు. సుప్రీంకోర్టు తీర్పు అందరు గవర్నర్లకు వర్తిస్తుంది. గవర్నర్ %–% ముఖ్యమంత్రుల మధ్య ప్రతి రాష్ట్రంలోనూ గొడవ ఉండదు. కేంద్రంలో రాష్ట్రాల్లో వేరే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఈ ఆలస్యాలు కావాలని చేస్తున్నట్టు కనపడుతూనే ఉంది. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసుకోలేక పరిపాలన స్తంభించిపోతున్నది. తమిళనాడు వెర్సస్ గవర్నర్ ఆఫ్ తమిళనాడు (2025) కేసులో గవర్నర్ ‘పాకెట్ వీటో’ వాడుతున్నారని తీవ్ర విమర్శలు వచ్చాయి. ‘పాకెట్ వీటో’ అంటే బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో ఉంచటం. రాష్ట్రపతి వేసిన ఐదు కీలక ప్రశ్నలు ఇవే: 1) ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అధికారాలు న్యాయపరంగా పరిశీలించదగినవేనా? 2) ఆర్టికల్ 361 ప్రకారం గవర్నర్/ రాష్ట్రపతి పూర్తిగా న్యాయ సమీక్షకు అతీతమా? 3) రాజ్యాంగ కాలపరిమితి లేకపోతే గవర్నర్ బిల్లుపై నిర్ణయం తీసుకోవడం ఏ విధంగా జరగాలి? 4) ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి చేసే నిర్ణయాలు న్యాయపరంగా సమీక్షించదగినవేనా? 5) ఆర్టికల్ 201 ప్రకారం బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధించవచ్చా? ఉందనుకుంటే సుప్రీంకోర్టు గడువులు ఇవ్వవచ్చా? రకరకాల అనుమానాలు: 1) ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కి నిర్ణయాల విచక్షణాధికారాలు ఉన్నాయా? గవర్నర్ రాష్ట్ర కేబినెట్ సలహా మేరకే పనిచేయాలా? అప్పుడు రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా తీసుకోవచ్చా? 2) ఆర్టికల్ 142 ప్రకారం కోర్టులు గవర్నర్/ రాష్ట్రపతిని తొలగించే ఆదేశాలు ఇవ్వగలవా? 3) గవర్నర్ అంగీకారం లేకుండా రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టం చట్టబద్ధమా? 4) ఈ అంశంపైన ఆర్టికల్ 145(3) ప్రకారం కనీసం ఐదుగురు న్యాయమూర్తులతో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాల్సిన అవసరముందా? 5) ఆర్టికల్ 131 ప్రకారం ఒరిజినల్ సూట్ లేకుండా కేంద్రం %–% రాష్ట్రాల మధ్య విభేదాలను సుప్రీంకోర్టు పరిష్కరించగలదా? న్యాయమూర్తి పార్థివాలా అభిప్రాయం ప్రకారం గవర్నర్‌కు ఒక బిల్లు వచ్చాక...

## వేములవాడ రాజన్న ఆలయ కోడెల మృతి ఘటనపై ప్రభుత్వం కీలక ఆదేశాలు

తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం:

తెలిపారు.గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

## భూ భారతి సర్వేను ప్రారంభించిన మంత్రులు


రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 3)** గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని విజయనగర్ కాలనీ వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే తేదీ 03.06.2025 రోజున మంగళవారం తెల్లవారుజామున పసునూరు గ్రామస్థుడు కదారి శ్రీను తండ్రి మల్లయ్య వయస్సు 45 సంవత్సరాలు డి కొత్తపెల్లి గ్రామస్థుడు అయిన తన బంధువు బీసు నరసయ్య ఇంటివద్ద గంగదేవమ్మ పండుగ ఉండగా హాజరు అయి, రాత్రి అందాజ 01.30 గంటల సమయములో హైదరాబాద్ వెళ్ళుటకు ఒక్కడే నడుచుకుంటూ నాగారం వస్తుండగా విజయనగర్ కాలని దగ్గర ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా తలకు తీవ్ర గాయము అయి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు కొంత కాలముగా హైదరాబాద్ లోని హయత్ నగర్ బిఎన్ రెడ్డి కాలనీ దగ్గర ఉంటూ కులీ పనులు చేస్తు జీవనం కొనసాగిస్తున్నడు, మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుని పెద్ద కొడుకు కదారి సాయి కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఎం.ఐలయ్య తెలిపారు

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివసించే షరీఫా బీ(68) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి.వి.జి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఫారూఖ్, ఖాజా, మహబూబ్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ఈతకు వెళ్లి ముగురు యువకుల గల్లంతు

ముగ్గురు యువకులు (మధుకర్ గౌడ్, నవీన్, హర్షవర్ధన్) గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు నిజాంసాగర్ వద్దకు చేరుకుని రాత్రి నుంచి గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మధుకర్ గౌడ్ మృతదేహం లభ్యం కాగా మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విషయం తెలుసుకున్న యువకుల కుటుంబీకులు, గ్రామస్తులు నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వద్దకు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. అప్పటివరకు స్నేహితులతో సరదగా క్రికెట్ ఆడిన ముగ్గురు యువకులు నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో గల్లంతయ్యారు. సోమవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. మండలంలోని సోమార్‌పేట గ్రామానికి చెందిన హర్షవర్ధన్ (16), తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన నవీన్ (17), ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మధుకర్‌గౌడ్ (17) నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌లో స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాగా సోమార్‌పేట గ్రామంలో 11 మంది యువకులు క్రికెట్ ఆడారు. మధ్యాహ్నం వేళ ఎండ వేడిమి ఎక్కువగా ఉండడంతో స్నానం చేసేందుకు హాసన్ పల్లి గ్రామ శివారులోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో దిగారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యారు.

## పోచారంలో మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్, వినోద్, శ్రీనివాస్ రెడ్డి




**పోచారం జూన్ 3 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎంతో మేలు జరుగుతుందని, సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందుతున్నాయని, పోచారం మున్సిపల్ పరిధిలో నివాస ఉంటుందని నిరుపేదలకు ఇంద్ర మహిళల పట్టాలను అందేలా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం అది కూడా 18 నెలల్లో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇంద్ర మహిళతోపాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, ఎర్ర రాజు, అంజన్ గౌడ్, మోటుపల్లి వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**హైదరాబాద్ – కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్ , మహబూబ్నగర్ జిల్లా గద్వాల్ నియోజకవర్గానికి చెందిన బొప్పల జమున, నల్గొండ జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గకు చెందిన కుర్ర సైదులు జనసైనికుల కుటుంబాలకు జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కావ్య మండపాక, ఆర్కే సాగర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులను అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసేనకుల కుటుంబాలకు భరోసాను కల్పిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, కలిగినేని ప్రసాద్ ,పులగం సుబ్బు ,వెంకట్ దొరబాబు, అనిత గాలి తదితరులు




NH paper 04-06-25 (4).pmd 2 6/4/2025, 1:31 AM

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 3(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (04.06.25) పోచారం ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్. మధ్యాహ్నం 1330 నుండి 1630 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వి బి ఐ టి, హెచ్పీసీఎల్, చైతన్య కాలేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# పాతబస్తీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**సూర్యాపేట జిల్లా. తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీ 12 వార్డ్ పాతబస్తీకి చెందిన కంచర్ల వీరాచారి నిన్న అకాల మరణం చెందడం జరిగింది. వారి కుటుంబానికి పాతబస్తీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 32000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతబస్తీ యూత్ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి స్వాతి సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు కాసాని శ్యామ్, కోశాధికారి ఎంగోజు మహేంద్ర చారి, కార్యవర్గ సభ్యులు గూడూరు విజయ్, సిరిగిరి సోమరాజు సీనియర్ సభ్యులు ఆదిల్,సోమాచారి రాజు, శ్రీనివాస్ రెడ్డి,శ్రీను చారి,. నరేష్, సోమాచారి, మహేష్ బక్క, మహేందర్ వాటర్, మహేష్ లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ లో రెవెన్యూ సదస్సు కు విశేష స్పందన





**ఘట్కేసర్ జూన్ 3 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు 3 జూన్ నుండి 12 జూన్ వరకు జరిగే రెవెన్యూ సదస్సులో భాగంగా 3వ తారీకు(మంగళవారం) నాడు ఘట్కేసర్ మరియు ఎదులాబాద్ గ్రామం లో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. రెవెన్యూ సదస్సుకు ప్రజలచే విశేష స్పందన వచ్చింది, ఘట్కేసర్ లో 45 అర్జీలు రాగా ఎదులాబాద్ లో 138 అర్జీలకు రెవెన్యూ సిబ్బంది వాటిని పరిశీలించి త్వరలో వారి అర్జీలకు వివరణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శరత్ చంద్రారెడ్డి పాల్గొని రెవెన్యూ సదస్సును తిలకించి, పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని మాట్లాడుతూ రెండు గ్రామాలలో ప్రజలు భూభారత్ చట్టం పై అవగాహన కల్పిస్తూ, వారి అర్జీలకు త్వరలో సమాధానం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, ఆర్ఐలు సాయిరాం, కావ్య, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు మరియు వాటిని తయారు చేయు పరికరాలు సీజ్

## ముగ్గురు నిందితుల అరెస్ట్.



**సూర్యాపేట జిల్లా. తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో జిల్లా సిసిఎస్, తిరుమలగిరి పోలీసుల, వ్యవసాయ శాఖ అధ్వర్యంలో తనిఖీలు.

- తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు రూ.4,62,000/- విలువైన 308 కేజీ నకిలీ పత్తి విత్తనాలు సీజ్. (గడ్డిమందు తట్టుకునే విత్తనాలు అంటూ), వాటిని తయారు చేయు ప్రాస్సెసింగ్ మోటార్ మరియు ప్లాస్టిక్



డ్రమ్ము, యాసిడ్ క్యానులు-15, షైన్ స్టార్ 03- డబ్బాలు స్వాదినం, ముగ్గురు నింధితులను అరెస్ట్ చేసిన తిరుమలగిరి పోలీసులు.

- నకిలీ విత్తనాలు అమ్మి వ్యవసాయానికి, రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.
- నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం.
- రైతులు విత్తన నాణ్యతను తనికి చేసుకోవాలి, వ్యసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి, కాంపిణి లేబుల్ ఉన్న విత్తనాలు, నమ్మకమైన డీలర్స్ వద్ద విత్తనాలు కొనుగోలు చేయడం మేలు.
- విడి విత్తనాలతో అధిక నష్టం. %ఖ%. నరసింహ, ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా .

జిల్లా పోలీసు కార్యలయం నంధు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ . ఎస్పీ వెంట అదనపు ఎస్పీ రవిందర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు, సి సి ఎస్ ఎస్ ఐ హరికృష్ణ, సి సి ఎస్ తిరుమలరి పి ఎస్ సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసి విక్రయిస్తున్న నింధితుడిని, వాటిని తీసుకపోయి విక్రయిస్తున్న మరో ఇద్దరు నిందితులని తిరుమలగిరి పోలీస్ వారు మంగళవారం రోజున నమ్మదగిన సమాచారం పై ఏ1 నింధితుని కౌలు భూమి నంధు తనికి అరెస్టు చేసినారు, సుమారు 4,62,000/- లక్షల విలువైన 308 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. %జతీ.చీశీ.116/2025 ఖ/ూవఝ 318(4) దీచీూ, ూవఝ 7 శీట జుజూాఝ. ూవఝ 19 శీట ూవవసంూాఝ 1966, ూవఝ 15(1) శీట జ్రూ ూాఝ% 1986 ప్రకారముగా కేసు నమోదు. రైతులకు వ్యవసాయానికి నష్టం కలిగే విధంగా నకిలీ విత్తనాలు అమ్మితే భారతీయన న్యాయ సంహిత, నిత్యవసర సరుకుల దుర్వినియోగం చట్టం, ఎనిమల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తాం, %ూణ% నమోదు చేస్తాం అన్నారు. ఇలాంటి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి అరుగాలం కష్ట పడి ఒక్కరైతు కూడా నష్టపోవద్దు అని కోరారు.

నిందితుల వివరాలు

%ూా%-1 సింగారపు యాదగిరి స్వామి వయస్సు 50 సంవత్సరాలు, %ూాఝ% అగ్రికల్చర్ %=/శీ% కోటిలింగాల కాలనీ, తిరుమలగిరి మున్సిపాలిటీ మరియు మండలం, సూర్యాపేట జిల్లా. -2. లొడంగి నవీన్ వయస్సు 25 సంవత్సరాలు, %ూాఝ% అగ్రికల్చర్ %=/శీ% నందపురం గ్రామం తిరుమలగిరి మున్సిపాలిటీ మరియు మండలం, సూర్యాపేట జిల్లా %ూా%-3.చిత్తలూరి సోమనారాయణ, వయస్సు 60 సంవత్సరాలు, %ూాఝ% వ్యవసాయం %=/శీ% చిర్రగూడూరు గ్రామం అడ్డగూడూరు మండలం, యాదాద్రి భోనగిరి జిల్లా

సూర్యపేట జిల్లా , తిరుమలగిరి టౌన్ మరియు మండలానికి చెందిన సింగారపు యాదగిరిస్వామి తండ్రి రంగయ్య అను వ్యక్తి తిరుమలగిరి శివారులో తన భూమి చుట్టు ఉన్న వారి భూములు కౌలుకు తీసుకొని, ప్రత్తి పంట సాగు చేసుకుంటూ, ఎక్కువ దిగుబడి రాక, పండించిన పత్తి నుండి గింజలు వేరు చేసి, వాటిని పత్తి విత్తనాలు తయారు చేయవచ్చు అని యూట్యూబ్ లో చూసినాడు, ఆ విదంగా చేసి వాటిని ఒరిజినల్ %దీ ×××% విత్తనాలు అని నమ్మించి రైతులకు అమ్ముకొని డబ్బులు సంపాదించుకోవాలని ఉద్దేశంతో, అతను అనుకున్న ప్రకారం అతను పండించిన పత్తి నుండి పత్తి గింజలు తీసి, నకిలీ పత్తి విత్తనాలు తయారు చేయడానికి కావలసిన సామగ్రి, అనగా 3 ఫేజ్ హెచ్ పి మోటార్, దానిని కలపడానికి డ్రమ్ములు, సల్ఫ్యూరిక్ యాసిడ్ క్యానులు మరియు పత్తి గింజలు రంగు రావడానికి షైన్ స్టార్ డబ్బాలు తీసుకవచ్చి, ఎవ్వరికీ అనుమానం రాకుండా అతను లీజుకు తీసుకున్న వ్యవసాయ భూమి వద్ద పెట్టి, సుమారు 308 కేజీ ల పై చిలుకు నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసినాడు. అతని పరిచయం ఉన్న నందాపురం గ్రామానికి చెందిన నవీన్ మరియు చిర్రగూడూరు గ్రామానికి చెందిన సోమనరాయణలకు కలిసి, అతని వద్ద పత్తి గింజలు ఉన్నాయి, వాటిని తయారు చేసినాను, ఎక్కువ దిగుబడి వస్తాయి, కంపెనీకి కన్నా తక్కువ రేటుకు ప్యాకెట్ 1500 రూపాయలకు అమ్ముతాను, వాటిని తీసుకపోయి ఎక్కువ రేటుకు అమ్ముకొమ్మని చెప్పి, వారికి మొదటగా 10 కేజీల చొప్పున ఇద్దరికీ ఇచ్చినాడు, వాటిని అమ్మి, మళ్ళీ కావాలి అని చెప్పడంతో లోడంగి నవీన్ కు మరొక 50 కేజీ లు మరియు చిత్తలూరి సోమ నారాయణ కి కూడా 40 కేజీ ల నకిలీ విత్తనాలు అమ్మినాడు, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో తిరుమలగిరి పోలిస్ వారు నిందితుల వ్యవసాయ భూముల వద్ద మరియు ఇండ్లలో దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన పరికరాలు స్వాదినం చేసుకుని ముగ్గురు నింధితులను అదుపులోకి తీసుకున్నారు.

### నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్

అన్నదాతను నమ్మించి మోసం చేసి నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల నివారణకోసం, గుర్తింపు కోసం లా అండ్ ఆర్డర్ పోలీసు తో పాటుగా సి సి ఎస్ టీమ్ పని చేస్తుంది, వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నాము, గతంలో ఈ రకమైన నేరాలకు పాల్పడ్డ నిందితులపై కూడా దృష్టి పెట్టాం, అలవాటుగా నకిలీ విత్తనాల సరఫరా చేస్తూ నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదు అని ఎస్పి హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పని చేసిన సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్సై హరికృష్ణ, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ లు విద్యాసాగర్ రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హోమ్ గార్డ్ మంజుల ఉన్నారు, తిరుమలగిరి పోలీసు అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఫ్రాడ్‌పై నివేదిక కోరిన కాగ్




గాంధీ భవన్, జూన్ 03: తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్న బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌పై పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లూఠీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడింగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భూమి సమస్యలు భూ భారతితో పరిష్కారం అవుతాయనిహౌహౌపీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ వెంకా రెడ్డి , కార్పొరేటర్లు హౌగంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావు,రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ హౌ చంద్రారెడ్డి లతో ఎమ్మెల్యే గాంధీ హౌపాల్గొన్నారు.భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు హౌనిర్వహిస్తున్నామన్నారు. తమ వద్దకు హౌవచ్చే అధికారులకు తమ సమస్యలను విన్నవించి పరిష్కరించుకునేందుకు ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హౌరెవెన్యూ సస్సులనుహౌహౌ3 వ తేదీ నుండి 6వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగునని ,ఉదయం 10 గంటలకు నిర్దేషిత ప్రాంతంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమవు తాయనిహౌఎమ్మెల్యే గాంధీహౌహౌహౌహౌవెల్లడించారు. 3వ తేదీన గోపనపల్లి, నల్లగండ్ల, నానక్రాంగూడ గ్రామాలకు సంబంధించి గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో, గుట్టల బేగంపేట్, ఇజ్జత్ నగర్, గఫూర్ నగర్, మాదాపూర్ గ్రామాలకు సంబంధించి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ లో గల వార్డు కార్యాలయంలో హౌ4వ తేదీ ఉదయం 10 గంటలకు రాయదుర్గం కల్వా, రాయదుర్గం పాన్ ముఖా, రాయదుర్గం పైగా, దర్గాహుస్సేన్ షావలి, ఖాజాగూడా గ్రామాలకు సంబంధించి దర్గా హుస్సేన్ షావలిలోని వార్డు కార్యాలయంలో, మియాపూర్, రామన్నగూడ, మక్తా మహబూబ్ పేట్ గ్రామాలకు సంబంధించి మియాపూర్ లోని మయూరి నగర్ లోని హౌవార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయన్నారు.5వ తేదీన ఉదయం 10 గంటలకు శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, కంచ గచ్చిబౌలి గ్రామాలకు సంబంధించి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో, తారా నగర్, చందానగర్ గ్రామాలకు సంబంధించి చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయి. చివరగా 6వ తేదీ ఉదయం 10 గంటలకు హఫీజ్ పేట్, కొత్తగూడ, మదీనగూడ గ్రామాలకు సంబంధించి హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్ లోని వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తారు అని ,ఇట్టి సస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిహౌఎమ్మెల్యేహౌహౌహౌగాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో , అధికారులు హౌనాయకులు, ప్రజలు, హౌతదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ





**కాజీపేట్ జూన్ 3 నమస్తే హైదరాబాద్**
మడికొండలోని సత్యసాయి గార్డెన్ లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఓ ఎస్ డి నార్ల సుమంత్ తండ్రి గారైన సుబ్రహ్మణ్యేశ్వర రావు-సుగుణ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుదీర్ఘకాలం టీజీ ఎన్పీడీసీఎల్ సేవలందించి ఏ డి ఈ/ఓపి/ కాజీపేట్ గా పదవి విరమణ చేసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రావు-సుగుణ మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. నార్ల సుబ్రహ్మణ్యేశ్వర రావు మొదట హెల్పర్ గా విధులలో చేరి పట్టుదలతో ముందుకు సాగి అంచలంచలుగా ఎదుగుతూ టీజీ ఎన్పీడీసీఎల్ సేవలు అందించారు అన్ని మంత్రి సురేఖ తెలిపారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేత

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు

## ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం



**నమస్తే హైదరాబాద్(శేరిలింగంపల్లి ) :** హౌశేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. హౌస్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని



మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలో కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకున్న మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గంగసానిపల్లి వద్ద లారీ ఆర్టీసీ బస్సు ఢీ

## వందేమాతరం టీం ఉచిత అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి చేర్చడం జరిగింది



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం గంగసానిపల్లి దగ్గర లారీ పల్లె వెలుగు బస్సు ఢీ కొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి కుమారు. ఉత్తన్న. రామంజులు. నారాయణ. వెంకటరమణ. అనే ఐదు మంది వ్యక్తులకు గాయాలైన విషయం తెలుసుకొని అక్కడ ఉన్న స్థానికులు ప్రభుత్వ అంబులెన్స్ కి ఫోన్ చేశారు అంబులెన్స్ రావడం లేట్ అవుతుంది అని ఆసుపత్రి వాళ్లు చెప్పగా. వెంటనే వందేమాతరం టీం కి కాల్ చేయగా వెంటనే స్పందించి వందేమాతరం టీం అంబులెన్స్ లో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చడం జరిగింది పలువురు స్థానికులు వందేమాతరం టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## భూ సమస్యలు తీర్చడానికె రైతు సదస్సులు



నమస్తే హైదరాబాద్ : మండలంలోని మామాడ గ్రామంలో నిర్వహిస్తున్న రైతు సదస్సులో నాయబ్ తహసీల్దార్ నక్క సాయి కృష్ణ తో కలిసి మాజీ జడ్పీటీసీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం రైతుల భూ సమస్యలు తీర్చాడానికే రైతు సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ,మాజీ సర్పంచ్ గాలి మధు,నాయకులు కాయిత తిరుపతి, చెన్నూరు పురుషోత్తం, తిరుపతి రెడ్డి, మధుసూదన్, వినోద్ రెడ్డి గొర్కా రాజన్న,గజ్జి సురేష్, తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

రెవెన్యూ గ్రామ సభల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అదనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం మండలంలోని అన్నాసాగర్, గోప్లాపూర్ గ్రామాలతో పాటు అడ్డాకుల మండలం అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు వారి భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే దేవరకద్ర నియోజవర్గంలోని మూసాపేట మండలంలో ఈ రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. గోప్లాపూర్, అన్నాసాగర్ 25 దరఖాస్తులు రాగా, శాఖాపూర్‌లో 30 దరఖాస్తులు వచ్చాయి. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్లు కిషన్‌నాయక్, శేఖర్, నయాబ్ తహసీల్దార్ ఖాలీద్ బీన్ ఏక్బాల్, డీటీ గీత పాల్గొన్నారు.

## మన ఊరి బడిని కాపాడుకుందాం

**మన ఊరి పిల్లలను మన బడిలోనే చేర్పిద్దాం**

**నాణ్యమైన విద్యతోపాటు ఫీజుల భారం నుండి ఉపశమనం పొందుదాం**

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య**




నమస్తే హైదరాబాద్ : కోదాడ డివిజన్ నుండి ప్రారంభమైన యుటిఎఫ్ విద్యార్థుల నమోదు ప్రచార జాత.. మన ఊరి పిల్లలను మన పాఠశాలల్లోనే చేర్పించి మన ఊరి బడిని కాపాడుకుందాం అని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సోమయ్య అన్నారు. మంగళవారం కోదాడ యుటిఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల నమోదు ప్రచార జాత వాహనాన్ని పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికే నష్టమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందడంతో పాటు ఫీజుల భారం నుంచి ఉపశమనం పొందాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందన్నారు. బడుల బాగు కోసం పిల్లలందరికీ అంతరాలు లేని నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృషిలోని భాగమే ఈ ప్రచార జాత అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రచార జాత మంగళ బుధవారాల్లో కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో కొనసాగుతుందన్నారు ప్రచార జాతకు ప్రజలు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి పాండురంగ చారి, జ్యోతి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి ఏ జనార్దన్, గెజిటెడ్ హెచ్‌ఎంలు ఏ శ్రీదేవి, పిచ్చయ్య డివిజన్లోని మండలాల బాధ్యులు మైసయ్య ,శ్రీనివాసరావు, మండవ ఉపేందర్ ,సైదిరెడ్డి నక్క శీను ,అంజి సీనియర్ నాయకులు పిడతల శ్రీనివాసరావు ,ఎండి హమీద్, కిషోర్, బాబు, మాతంగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ధర్మసాగర్ మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల డిమాండ్

నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్): ధర్మసాగర్ మండల విద్యాధికారి కార్యాలయం వర్కింగ్ టైం లో తాళాలు వేసి ఉండడం దారుణమని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సీపతి వినయ్ మంగళవారం తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల, సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడానికి వెళ్ళిన నాయకులకు ఎంఈఓ అందుబాటులో లేకుండా ఉన్న సిబ్బంది వినతిపత్రం తీసుకోకుండా ఎంఈఓ కు సమస్యలపై వినతిపత్రం ఇస్తాం అని ఫోన్లో సంప్రదించగా నేను లేను ఉన్నప్పుడు రండి అన్నారు.వినతిపత్రం తీసుకోవడానికి ఎవరు స్పందించకపోవడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు ఒక మండల విద్యా అధికారి కార్యాలయాన్ని వర్కింగ్ టైం లో తాళాలు వేసుకొని వెళ్లడం అత్యంత దుర్మార్గమని వెంటనే మండల విద్యాధికారి రాందన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు

ఇట్టి సంఘటనపై డిఇఓ వసంతి గారు స్పందించాలని డిమాండ్ చేశారు జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర కేంద్రం పిలుపులో భాగంగా తీసుకొని




వస్తే స్పందించకుండా ఆఫీసుకు తాళాలు పెట్టుకోవడం అత్యంత దుర్మార్గం వెంటనే ధర్మసాగర్ మండల విద్యాధికారి రాందన్ ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఎవరు అందుబాటు లేకపోవడంతో తాళాలు వేస్తున్న ఆఫీస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ పాఠశాలలో కొన్నిటికి ప్రహరీ గోడ లేకపోవడం కొన్ని పాఠశాలలో కనీస వాటర్ సౌకర్యం లేకపోవడం , పాఠశాలను పరిశుభ్రం చేయడానికి స్కావెంజర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆరోపించారు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందుకే ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చేరన్, కోటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్నదని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్%ద%బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శస్విని రెడ్డి మాట్లాడుతూ. ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోంది. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారి కలలను సాకారం చేస్తున్నాయి. తలదాచుకునే చోటు కలిగిన ప్రతి కుటుంబం







సమాజంలో గౌరవంతో బతికే అవకాశం పొందుతుంది, అని పేర్కొన్నారు..అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం పట్టా కాదు, పేదల భవిష్యత్తుకి బలమైన బునియాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తలదాచుకునే ఇంటి కోసం భూమిని, నిర్మాణానికి ఆర్థికసహాయాన్ని అందిస్తోంది, అని వివరించారు..కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఇన్నేళ్లుగా అద్దె ఇంట్లో జీవితం గడిపాం. ఇప్పుడు మా కుటుంబానికి ఓ గౌరవం వచ్చినట్టు ఉంది," అంటూ ఒక లబ్ధిదారుడు ఆనందంతో చెప్పారు..పట్టాల పంపిణీ అనంతరం, ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మండలంలోని పథకాల అమలు, నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

## మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లను ఏర్పాటు చేయాలి

### రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య జిల్లా కలెక్టర్ కి వినతులు



నమస్తే హైదరాబాద్ : మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లను ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ కు మంగళవారం కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ మాట్లాడుతూ రజకులమైన మేము మైల బట్టలు ఉతకడానికి మాకు సరైన నీటి సౌకర్యం లేక, దోభి ఘాట్లు లేక, మాకు ఉపాధి లేక మా కుటుంబాలను పోషించుకోలేక మా పిల్లలను, చదివించుక లేక మా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి దుర్భర జీవితాలు అనుభవిస్తున్నామన్నారు. దయచేసి మాకు జిల్లా పంచాయతీ రాజ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఫండ్ జనరల్ ఫండ్ ,ద్వారా మాకు బుక్కరాయసముద్రం మండలం చాకలి ఐలమ్మ కాలనీ నందు మరియు 2.గార్లదిన్నె మండలం కల్లూరు నందు మరియు 3.పామిడి గ్రామము నందు మరియు 4. యాడికి గ్రామం నందు మరియు 5.యాడికి మండలం పుప్పాల గ్రామము నందు మరియు 6.సింగనమల సోధన పల్లి గ్రామము నందు మరియు పెద్దవడుగూరు నందు ఏర్పాటు చేసి మాకు ఉపాధి అవకాశములు కల్పించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరనీరాజనానికి పోటెత్తిన జనం..

**స్వరనీరాజనానికి పోటెత్తిన జనం..**
**డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో మాచర్లలో కనీవినీ ఎరుగని రీతిలో సినిమా పాటల పోటీలు..**
**ఆదివారం ఉదయం నుండి సోమవారం తెల్లవారుజాము వరకు నిర్విరామంగా కొనసాగిన కార్యక్రమం...**






నమస్తే హైదరాబాద్ :
గానగంధర్వుడుడాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆదివారం నిర్వహించిన "స్వరనీరాజనం" తెలుగు సినిమా పాటల పోటీలకు జనం పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండి జరిగిన ఎంపికకు జిల్లా స్థాయిలో ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుండి 150 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఎంపికైన వారితో అనంతరం రెండు గంటల విరామం తర్వాత పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు సోమవారం తెల్లవారుజాము మూడు గంటల వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ ప్రారంభించి కొనసాగించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షులు
కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో మొట్టమొదటిగా డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విచ్చేసిన గాయనీ గాయకులందరికీ ఆయన కళా పరిషత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాటల పోటీల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి 10000వేల రూపాయలను విజయవాడకు చెందిన ఎమ్మెస్ శివ బాబు, ద్వితీయ బహుమతి 7000 రూపాయలను వి ఆనందరావు, తృతీయ బహుమతి 5000 రూపాయలను కెయం నాయుడు, నాలుగవ బహుమతి 4000 రూపాయలను బి. కోటేశ్వరరావు, ఐదవ బహుమతి 3000 రూపాయలను వేజెండ్లకు చెందిన వెంకటేశ్వర్లు గెలుపొందారు. వారితో పాటుగా మరో 35 మంది గాయనీ గాయకులకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పది మంది మహిళలకు వెయ్యి రూపాయల ఖరీదు చేసే చీరలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి,ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు కళా పరిషత్ తరపున జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ మాచర్లలో మునుపెన్నడూ లేని విధంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు.
ఎప్పుడూ కక్షలు కార్పణ్యాలతో ఉండే పల్నాడు ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆనందింప చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తిని, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులు కాశిబోయిన శివశంకర్,గట్ల కోటిరెడ్డిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిగొడుపు నరసరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం ఆద్యంతం ఆయన పాటల పోటీలను తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి శాయిమార్కొండా రెడ్డిలు కూడ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, ఎస్ వి ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, ఆక్స్ఫర్డ్ స్కూల్స్ మాజీ ప్రిన్సిపల్ సైకాలజిస్ట్ ఎంబిఎస్ కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు తోపాటు పట్టణంలోని లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ న్యాయవాదులు, డాక్టర్లు, పుర ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలకు హైదరాబాదుకు చెందిన రాజగోపాల్, కళ్యాణి, విశ్వేశ్వరరావు, గొట్టిపాటి రామారావు లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# యోగా శిక్షణ తరగతులు

నమస్తే హైదరాబాద్ : పో కూరి మాల్యాద్రి,యోగాంధ్ర కార్యక్రమములో భాగముగా ఇన్చార్జి ఎంపీడీవో కార్లో ఒంగోలు కె. నరేంద్రదేవ్ చుండి సచివాలయంలో యోగా శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వయసుల వారు యోగా లో పాల్గొనాలని ,అంతేకాకుండా ధ్యాన పద్ధతులను నేర్చుకొని మానసిక ,శారీరక ఆరోగ్యాన్ని ప్రశాంతతను అలవరచుకోవాలని తెలిపారు. పారిశుధ్యం ఆరోగ్య పరిరక్షణ పై సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ వయసుల చెందిన 30 మంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ ప్రేమికునికి ఘన సన్మానం



నమస్తే హైదరాబాద్ : ది. 03-06-2025 మంగళ వారం నాడు ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా కోదాడ వాసి, సైకిల్ ప్రేమికుడు, ఇప్పటి వరకు 3,50,000 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించిన 71 సంవత్సరాల వ్యక్తి బాబు ని కోదాడ యం.యస్ విద్యా సంస్థల లో పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు లు శాలువాతో సన్మానించి కొంత ఆర్థిక చేయూత అందించారు.
ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, తేజ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి.యాదగిరి రెడ్డి, కళాశాల సిబ్బంది జి. నాగేశ్వరరావు, బి .నాగేశ్వరరావు, జానీ మియా, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అడ్డంకులు కలిగించవద్దు

## అఖిలపక్ష నాయకుల ఏకాభిప్రాయం

నమస్తే హైదరాబాద్ : నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ మరియు సంఘసంస్కర్తలైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఎవరూ అడ్డంకులు కల్పించొద్దని పట్టణంలోని అఖిలపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రధాన కూడలి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి ప్రక్కన తాత్కాలికంగా అంబేద్కర్, జ్యోతిరావు పూలే దంపతుల ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో భాగంగా రావి చెట్టు కింద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని అప్పటి పాలకులు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో పునర్ నిర్మిస్తామని మాట ఇచ్చి తప్పినందున ఈ రోజున అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని కానీ విద్యుత్ శాఖ వారు అడ్డు వస్తున్నందున సంబంధిత మున్సిపాలిటీ వారు తాసిల్దార్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని వారు కోరారు. శంకుస్థాపన కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి



కోదమగుండ్ల నాగేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఎమ్మార్పీఎస్సీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడవల్లి చంద్రయ్య డాల్ఫిన్ శ్రీనివాస్, తక్కెళ్ళ నాగార్జున, శంకర్ రెడ్డి, నీల రామ్మూర్తి, టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, కాలం నాగయ్య, కొమ్మరాజు వెంకట్ పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ఆర్పిసి విజిలెన్స్ సెల్ నంద్యాల జిల్లా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన.కే.అస్తాన్ వలి

నమస్తే హైదరాబాద్ : భారత రాజ్యాంగంలోని చట్టాలను భారత దేశ పౌరులకు అవగాహన కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి గారు అన్నారు అనంతరం ఆయన మంగళవారం కొలిమిగుండ్ల లో మాట్లాడుతూ ఎన్ హెచ్ఆర్పిసి విజిలెన్స్ సెల్ జిల్లా చైర్మన్ గా కే అస్తాన్ వలి గారికి నియామక పత్రాన్ని ఐడెంటి కార్డు అవార్డు సర్టిఫికెట్ ను అందజేశారని సంస్థ నియమ నిబంధనాల మేరకు మానవ హక్కుల పరిరక్షణ కొరకు కృషి చేయాలని ప్రజా సమస్యలు మరియు మానవ హక్కులకు ఎటువంటి సందర్భంలో భంగం వాటిల్లిన ఉల్లంఘన జరిగిన సంస్థ దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా విధులు నిర్వహించాలని బాల్యవివాహాల గురించి పల్లెలలో పట్టణాల్లో అవగాహన కల్పించాలని మరియు అవినీతిరహిత సమాజాన్ని ఏర్పాటు చేసే విధంగా విజిలెన్స్ సెల్ జిల్లా చైర్మన్ గా విధులను క్రమశిక్షణగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సకాలంలో న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి వివిధ కమిషన్ల దృష్టికి తీసుకెళ్లి న్యాయ పరిష్కారం చేసే విధంగా విధులను నిర్వర్తించాలని ఆయన తెలిపారు



# రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో పుట్టినరోజు వేడుకలు నిషేధం

## కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరిక



నమస్తే హైదరాబాద్ : రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో వ్యక్తిగత ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ యువకులకు ఉద్బోధించారు. సోమవారం రాత్రి కోదాడలోని ఓ దాబాలో మిత్రుని పుట్టిన రోజు సందర్భంగా కొందరు యువకులు వేడుక నిర్వహించారు. దాబా బయటకు వచ్చి రోడ్డుపై విచ్చలవిడిగా చిందులేస్తూ అల్లరి చేస్తున్న కొందరు యువకులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకను ఇంట్లో అమ్మనాన్నలు, తోబుట్టువులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన యువకులను హెచ్చరించారు

# అమృత్ పథకంలో భారీ స్థాయిలో అవినీతి

- జర్నలిస్ట్ ల ముసుగులో అమృత్ పైలాన్ విధ్వంసం
- వాస్తవాలు తెలియజేయడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత
- ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఏడాదిలోనే అభివృద్ధి పథంలో కావలి
- గత ఐదేళ్ల విధ్వంసక పరిపాలన పై మండిపడ్డ కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి






నమస్తే హైదరాబాద్ : ,పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రవేశపెట్టిన అమృత్ పథకం పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకుందని, కోట్ల రూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. జూన్ 4వ తేదికి ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు, వివిధ వర్గాల వారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, గత ఐదేళ్ల కాలంలో జరిగిన విధ్వంసం పై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. అమృత్ పథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం ఉందని, కూల్చవద్దని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమిషనర్, తహసీల్దార్ లకు ఏప్రిల్ 10, 2020 న జర్నలిస్ట్ లు అందజేసిన లేఖను, అదే రోజు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీ రాత్రి జరిగిన విధ్వంసం, మందాడి చెరువులో వాటి శిదిలాల వీడియోను ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్ క్లబ్ వద్దని జర్నలిస్టు వారించినా మాజీ ఎమ్మెల్యే పెడ చెవిన పెట్టారని, 11వ అర్థరాత్రి కూల్చి, 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పైలాన్ లో జరిగిన అవినీతి కనబడకుండా ఉ ండటానికి, జర్నలిస్ట్ లు అడ్డు పెట్టుకొని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని వారి నమ్మించి వారిని మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేత విషయంలో జర్నలిస్ట్ లు మౌనంగా ఉండటంతో అప్పట్లో ఏ పేపర్, టివి లలో ఈ వార్త వెంటనే రాలేదని తెలిపారు. ప్రభుత్వ ఆస్థి అయిన పైలాన్ ధ్వంసం అయితే ఆ పైలాన్ ని ఆఫ్త్రాల్ అంటూ ప్రతాప్ రెడ్డి మాట్లాడాటం దుర్మార్గం అన్నారు. రూ.57.92 కోట్లతో అమృత్ పథకం టెండర్లను కేఎస్ఎల్ఆర్ కంపెనీ దక్కించుకుందని, ట్యాంకులు మాత్రమే కట్టారని, 160 కిలోమీటర్ల పైప్ లైన్లకు గాను 83 కీమీ పైప్ లైన్ వేయకుండా రూ.13 కోట్లు దోచుకున్నారని, ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్ లైన్ వేయకుండా తాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం ఐదేళు నీటి ట్యాంకర్ల తో రూ.9.55 కోట్ల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడం వలన అమృత్ పథకం క్రింద ప్రజల నుండి వసూలు కావలసిన నీటి పన్ను 4.51కోట్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. దీని వలన రూ.27 కోట్ల తాగునీటి బారం మున్సిపాలిటీపై పడిందన్నారు. అమృత్ పథకానికి మున్సిపాలిటీ రూ.51.92 కోట్ల రుణాలు తెచ్చిందని, అసలు తీర్చకపోగా ఇప్పటికీ వడ్డీ చెల్లిస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్ధిక సంఘం నిధులు రాలేదని తెలిపారు. కావలి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగితే కౌన్సిల్ కు అన్నీ తెలుస్తాయని, ఎన్నికలు జరగకుండా చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి దన్నారు. ప్రెస్ క్లబ్ కోసం అమృత్ పైలాన్ ధ్వంసం చేసిన ప్రతాప్ కుమార్ రెడ్డి ఐదేళ్లలో పైలాన్ ఎందుకు కట్టించలేక పోయాడని ప్రశ్నించారు. ఇదే అమృత్ పైలాన్ ను నా సొంత నిధులతో శంకుస్థాపన చేసి నిర్మిస్తాని తెలిపారు. 94 శాతం అమృత్ పథకం పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారని, కానీ పనులు మాత్రం చేయలేదని, దోషులను శిక్షించేందుకు విజిలెన్స్ కమిటీ వేద్దామా? అని ప్రజలను ప్రశ్నించారు. నీటి శుద్ధి ప్లాంట్ 84 శాతం పూర్తి చేశారని చెబుతున్నా పనులు చేయలేదని, ఇక్కడా డబ్బులు దోచేశారని తెలిపారు. ఉదయగిరి రోడ్డులోని జాతీయ రహదారిపై మున్సిపాలిటీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి వచ్చే పైప్ లైన్ ధ్వంసం చేశారని, దీని విలువ 7.40 కోట్లు అని, ఎలాంటి నష్ట పరిహారం జాతీయ రహదారి సంస్థ నుండి రాబట్ట కుండా కాంట్రాక్టర్లతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కుమ్మక్కు అయ్యాదని మండిపడ్డారు. దానిని ప్రస్తుతం రికవరీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఒక్క తాగునీటి పథకం లోనే రూ.35 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలోదూసుకెళు తుందని తెలిపారు. ఏడాది లో జరిగిన అభివృద్ధి ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. దగదర్తి మండలంలోని కొరుగుంట నుండి కావలి రూరల్ మండలంలోని లక్ష్మీపురం వరకు గల రైల్వే గేట్ల వద్ద ఆర్వోబి, ఆర్ యుబి ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, పలు చోట్ల రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ. 13.48 కోట్లతో కావలి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే అమృత్ 2.0 కు రూ.15.26 కోట్లు, యుఐడిఎఫ్ నిధులు 22.8 కోట్లతో పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కావలి లో చిరు వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేందుకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో 360 షాపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల షాపులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నూతన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని, టౌన్ హాల్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్తను సేకరిస్తున్నామని, బిన్ ఫ్రీ సిటీగా మారుస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా మరమ్మత్తులకు నోచుకోని ఉదయగిరి బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనేక చోట్ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, భాష్యం స్కూల్ నుండి మున్సిపల్ ఫ్లాట్స్ వరకు 27.5 కోట్లతో జాతీయ రహదారిని విస్తరిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన కావలి – తుమ్మలపెంట రోడ్డు, దగదర్తి – బుచ్చి రోడ్డులకు మోక్షం కలిగిస్తూ కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు చేయిస్తున్నామని, త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కావలి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన మాగుంట పార్వతమ్మను స్మరించుకుంటూ కావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ రోడ్డుగా ప్రభుత్వం తో జీవో జారీ చేయించడం జరిగిందన్నారు. 58.82 కోట్లతో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రోడ్ల పనులు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించే డిఆర్, డిఎం ఛానల్ పనులు శర వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మెట్ట ప్రాంతానికి కూడా రెండో పంటకు నీరు అందించడం జరిగిందని తెలిపారు. రూ.48.48 కోట్లతో పంచాయతీ రాజ్ పనులు చేస్తూ ఉన్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ తో గ్రామాల్లో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నామని, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రూ. 24 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏరియా హాస్పిటల్ లో సౌకర్యాల కల్పన కోసం రూ.44 లక్షల ఎంపీ నిధులతో పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. రైతు బజార్ ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉ ంచడానికి రూ.38 లక్షలతో పనులను చేపట్టినట్లు తెలిపారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, కావలిని కాపు కాస్తానని తెలిపారు.

## గుర్రం మల్లేశ్వరమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర,ఇరిగినేని, దారపనేని,బైరెడ్డి, గుర్రం



నమస్తే హైదరాబాద్ : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సట్టుమడుగు గ్రామ సీనియర్ రాజకీయ నాయకులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు కీర్తిశేషులు గుర్రం శేషయ్య సతీమణి గుర్రం మల్లేశ్వరమ్మ మంగళవారం మృతి చెందారు. మల్లేశ్వరమ్మ మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇరిగినేని రవీంద్రబాబు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మండల టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు వారి కుమారులు గుర్రం రామసుబ్బారావు, నరేంద్ర, కుమార్తె రమణమ్మ, కీర్తిశేషులు గుర్రం శేషయ్య సోదరుని కుమారులు గుర్రం నాగేశ్వరరావు, గుర్రం రమేష్ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లేశ్వరమ్మ మృతి పట్ల చిలంకూరు మాజీ సర్పంచ్ యరశింగు ముసలయ్య, రాజకీయ సీనియర్ నాయకులు పచ్చావా పేరయ్య, దేవరపు డాల్ మాల్యాద్రి, వగ్గంపల్లి టిడిపి నాయకులు చావా సుబ్బారావు, యరశింగు వెంకటేశ్వర్లు, అల్లు శ్రీనివాసులు, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, దేవరపు మాల్యాద్రి అండ్ బ్రదర్స్, పచ్చావా వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్స్, డాక్టర్ కోటపాటి శ్రీ చరణ్, బబ్లు బ్రదర్స్ పామూరు మండల టిడిపి శ్రేణులు, సానుభూతిపరులు మల్లేశ్వరమ్మకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జిల్లా విస్తృతస్థాయి సమావేశం



నమస్తే హైదరాబాద్ : జిల్లా పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వైసిపి విస్తృతస్థాయి సమావేశం మంగళవారంజరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

## మంత్రి డివిబి స్వామిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : అమరావతి వెలగపూడి సచివాలయంలో మంత్రి డోల వీరాంజనేయులు స్వామిని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## విద్య ద్వారా నాయకత్వ లక్షణాలు



నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: మండలంలోని బుర్రయ్య కాలనీ ఆమోదగిరి పట్నం 1అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ ఆసాది బ్యులా మరియు లక్ష్మి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన వారికి నాయకత్వ లక్షణాలు అధికంగా ఉంటాయని, కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారత అనేది కౌమారదశలో ఉన్న బాలికలను వారి ఆరోగ్యం, విద్య, సామాజిక నైపుణ్యాలు, మరియు ఇతర అంశాలలో జత పరచడం, వారిని నాయకులుగా తయారుచేయడం మరియు వారి కమ్యూనిటీలలో చురుకైన భాగస్వామ్యం అందించడం. కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారత యొక్క బాలికలకు విద్య, జీవన నైపుణ్యాలు, మరియు వృత్తి నైపుణ్యాల ద్వారా సాధికారత కల్పించడం వారి భవిష్యత్తును మెరుగుపరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కే లక్ష్మి హెల్పర్లు టీ నిర్మల రఘువర్ధిని వివోఏపి మాధవి బాలికల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చిలుకూరులో జాతరకు ముస్తాబైన గంగమ్మ తల్లి దేవాలయం

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా యాదవుల కుల దైవము అయిన గంగమ్మ తల్లి జాతర నిర్వహించుకునేందుకు యాదవులు సిద్ధమయ్యారు. ఈనెల 8, 9 తారీకు లో జరిగే జాతరను గ్రామ ప్రజలు, పెద్దలు, మరియు యువకులు అందరూ కలిసి విజయవంతం చేయాలని, గంగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు, రైతులు సుఖశాంతులతో వర్ధిల్లాలని గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పుట్టపాక సత్యనారాయణ,మరియు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.



# సినిమా



## టాలీవుడ్ తోపు హీరోయిన్..

చాలా మంది లాగే డాక్టర్ కావాల్సిన ఈ అమ్మాయి అనుకోకుండా హీరోయిన్ గా మారింది. తన నటనా ప్రతిభతో అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. కోట్లాది మంది అభిమానులును సొంతం చేసుకుంది. చక్కటి చీరకట్టులో.. నిండైన రూపంతో పదహారణాల తెలుగింటి అమ్మాయిగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైంది. ఒక్క తెలుగులోనే కాదు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి మెప్పించిందీ అందాల తార. ఫ్యామిలీ ఆడియెన్స్ అయితే ఈ బ్యూటీ సినిమాలకు బ్రహ్మరథం పట్టేవారు. ఇక అప్పట్లో స్టార్ హీరోలు సైతం ఆమె డేట్స్ కోసం ఎదురు చూసేవారంటే.. ఆమె క్రేజ్ ఏ రేంజ్ లో ఉండేదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సుమారు దశాబ్ద కాలం పాటు సిల్వర్ స్క్రీన్ పై సందడి చేసిన ఈ అందాల తార 100 కు పైగా సినిమాల్లో నటించింది. సినిమా ఇండస్ట్రీలో ధ్రువతారగా వెలిగిన ఈ అందాల తార అనుకోని ప్రమాదంలో కన్ను మూసింది. 2004లో జరిగిన ఓ హెలికాప్టర్ ప్రమాదంలో ఈ లోకం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఆమెతో పాటు ఆమె సోదరుడు కూడా కన్ను మూశారు. అప్పటికే ఆమెకు పెళ్లయింది. రెండు నెలల గర్భవతి కూడా. ఆమె మరెవరో కాదు అభినవ సావిత్రిగా గుర్తింపు తెచ్చుకున్న సౌందర్య. మనవరాలి పెళ్లి' అనే సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది సౌందర్య. ఆ తర్వాత'రాజేంద్రుడు గజేంద్రుడు' సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఆపై మాయలోడు, హలో బ్రదర్, అల్లరి ప్రేమికుడు, మేడమ్, పెదరాయుడు, అమ్మోరు, ఇంట్లో ఇల్లాలు వంటిట్లో ప్రియురాలు, దొంగాట, పెళ్లి చేసుకుందాం, ప్రేమించుకుందాం, చూడాలని ఉంది, శ్రీరాములయ్య, అంతఃపురం, రాజా, అన్నయ్య, జయం మనదేరా, శ్రీ మంజునాథ, నిన్నే ప్రేమిస్తా. ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ సొంతం చేసుకుందీ అందాల తార. సినిమా కెరీర్ పీక్స్ లో ఉండగానే 2004లో జరిగిన ఓ హెలికాప్టర్ ప్రమాదంలో సౌందర్య కన్నుమూసింది. ఇప్పుడీ అందాల తార ప్రస్తుతం భౌతికంగా మన మధ్య లేరు. కానీ ఆమె నటించిన సినిమాలు, పోషించిన పాత్రల రూపంలో ఎల్లప్పుడూ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచి ఉంటుంది.



## గుమ్మడి విత్తనాలు ఆరోగ్యానికి మంచివే..



గుమ్మడికాయ గింజలు ఆరోగ్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానిక మంచిది. కానీ మంచిదికదాని అతిగా తీసుకుంటే అమృతం కూడా విషంగా మారుతుందని మీరు వినే ఉంటారు. ఈ విషయంలో గుమ్మడికాయ గింజలకు ఎలాంటి మినహాయింపులేదు. వీటిని ఎక్కువగా తినడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..గుమ్మడి గింజల దుష్ప్రభావాలు ఇవే..

ఆరోగ్యానికి మంచి చేసే గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వాటిని అధికంగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు సంభవిస్తాయని నిపుణులు అంటున్నారు.

గుమ్మడి గింజలను అధికంగా తీసుకోవడం వల్ల కొంతమంది బరువు పెరిగే అవకాశం ఉంది.

గుమ్మడి గింజలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు రావచ్చు. గుమ్మడి గింజల అలెర్జీ ఉంటే, వాటిని తీసుకోవడం తగ్గించడం మంచిది.

ఈ విత్తనాలను అధికంగా తీసుకోవడం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, దగ్గు వస్తుంది.

గుమ్మడికాయ గింజలను తరచుగా తీసుకోవడం వల్ల కొంతమందిలో రక్తపోటు తగ్గుతుంది. కాబట్టి ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు వీటిని తినకపోవడమే మంచిది.

గుమ్మడి గింజలను చిన్న పిల్లలకు ఇవ్వకూడదు. ఎందుకంటే ఈ విత్తనాలు పిల్లల గొంతులో చిక్కుకునే అవకాశం ఉంది. పెద్దలు కూడా దీన్ని సరిగ్గా నమిలి, తిని మింగాలి.

గుమ్మడికాయ గింజలను సరిగ్గా తీసుకుంటేనే వాటి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల మంచి కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. కాబట్టి వీటిని తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సలాడ్లు, గ్రానోలా బార్లు, స్మూతీస్ వంటి ఆహారాల్లో గుమ్మడికాయ గింజలను తీసుకోవచ్చు. వీటిని తేలికగా వేయించి కూడా తీసుకోవచ్చు.

## కిర్రాక్ లుక్‌తో హెూండా ఈవీ బైక్.



హెూండా తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ అయిన ఈ-వీఓను చైనాలో ఆవిష్కరించింది. చైనా స్థానిక కంపెనీ అయిన గ్వాంగ్జౌ సహకారంతో ఈ ఈవీ బైక్‌ను అభివృద్ధి చేశారు. ఈ బైక్ ధర మన కరెన్సీలో సుమారు రూ. 3.56 లక్షల నుంచి రూ.4.39 లక్షలు మధ్య ఉంటుంది. హెూండా ఈ-వీఓ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ 4.1 కేడబ్ల్యూహెచ్, 6.2 కేడబ్ల్యూహెచ్ రెండు బ్యాటరీ ప్యాక్‌లతో అందుబాటులో ఉంటుంది. కేఫ్-రేసర్ మోడల్ 4.1 కేడబ్ల్యూహెచ్, 6.2 కేడబ్ల్యూహెచ్ వేరియంట్‌లకు వరుసగా 143 కిలోలు, 156 కిలోల బరువు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఎలక్ట్రిక్ బైక్ ప్రామాణిక లక్షణంగా డ్యూయల్-ఛానల్ ఏబీఎస్‌ను కూడా పొందుతుంది. ఇది నలుపు, తెలుపు రెండు రంగుల ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ ఈవీ బైక్ 7 అంగుళాల టీఎఫ్‌టీ డాష్‌బోర్డ్, నావిగేషన్, మ్యూజిక్ కంట్రోల్స్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, బ్యాటరీ ఎస్ఓసీ వంటి కొన్ని ఆధునిక లక్షణాలు ఆకట్టుకుంటాయి. ఈ బైక్స్ ఎకో, నార్మల్, స్పోర్ట్ అనే మూడు రైడ్ మోడ్‌లలో అందుబాటులో ఉంటాయి. 4.1 కేడబ్ల్యూహెచ్ వేరియంట్‌తో ఫ్రంట్ డాష్‌క్యామ్ ప్రామాణికంగా అందిస్తారు. అయితే 6.2 కేడబ్ల్యూహెచ్ గ్రేడ్ వెనుక డాష్‌క్యామ్‌తో అందుబాటులో ఉంటుంది. 4.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ 120 కిలో మీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. 6.2 కేడబ్ల్యూహెచ్ గ్రేడ్ బ్యాటరీ పూర్తిగా ఛార్జ్ చేస్తే 170 కిలోమీటర్ల మైలేజ్ అందిస్తుంది. పోర్టబుల్ ఏసీ హెూమ్ ఛార్జర్ ద్వారా 1 గంట 30 నిమిషాల్లో ఛార్జ్ చేయవచ్చు. సాంప్రదాయ కారు ఛార్జర్ దాదాపు గంట సమయం పడుతుంది. మరోవైపు హెూమ్ ఛార్జర్‌తో 2 గంటల 30 నిమిషాల్లో చార్జ్ అవుతుంది. బ్యాటరీ ప్యాక్‌తో యాడ్ చేసిన ఎలక్ట్రిక్ మోటార్ 20.5 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని అందిస్తుంది. సుజుకీ, యమహా వంటి జపనీస్ పోటీ కంపెనీల మాదిరిగానే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో హెూండా ఆలస్యంగా ప్రవేశించిన వాటిలో ఒకటిగా ఉంది. భారతీయ మార్కెట్ విషయానికొస్తే హెూండా రెండు నెలల క్రితం యాక్టివా-ఈ, క్యూసీ-1 పేరుతో రెండు ఎలక్ట్రిక్ స్కూటర్‌లను ప్రవేశపెట్టిన విషయం విధితమే.

## సర్పంచ్ సాబ్, ఒక టైటిల్ గెలవండి..

ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది, ఎందుకంటే ఇప్పటి వరకూ టైటిల్ గెలవని రెండు జట్లైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%), పంజాబ్ కింగ్స్ (%ాదీఖూ%) మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో తుది సమరం జరగనుంది. అభిమానుల ఉత్సాహం గంట గంటకూ పెరుగుతూ, ఈ మ్యాచ్‌కు సంబంధించి ప్రతి వార్త వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 2014 తర్వాత తొలిసారి ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించిన పంజాబ్ కింగ్స్‌కి ఇది స్ఫూర్తిదాయకమైన రాక. ఆ విజయానికి ప్రధాన కారకుల్లో శ్రేయస్ అయ్యర్ ఒకడు. క్వాలిఫయర్ 2లో ముంబై ఇండియన్స్‌పై ఘనవిజయం సాధించడంలో ఆయన పాత్ర కీలకమైంది. అభిమానులు అతన్ని ప్రేమగా "సర్పంచ్ సాబ్" అని పిలుస్తున్నారు. తాజాగా ప్రీతి జింటా ఈ బిరుదు ఎలా వచ్చిందో ఆయన్ను అడిగినప్పుడు అయ్యర్ ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నాడు. "నాకు ఈ పేరు ఎలా వచ్చిందో నాకు తెలియదు కానీ అది బహుశా యాజమాన్యం నుంచే వచ్చినట్లు అనిపిస్తుంది. ఇప్పుడు పంజాబ్‌లో ఎక్కడికి వెళ్ళినా, చండీగఢ్‌లో హెూటల్ వెలుపల కూడా 'సర్పంచ్ సాబ్, ఒక పిక్ తీయాలి' అంటూ అభిమానులు అడుగుతారు" అని చెప్పాడు.అయ్యర్ మరోసారి తన అభిమానులను మురిపించే మధుర స్మరణను షేర్ చేశాడు %-% "ఒకసారి మేము ఇన్నోవాలో గ్రౌండ్ నుండి తిరిగి వస్తుండగా, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఐదుగురు వ్యక్తులతో ఉన్న ఓ కారు మమ్మల్ని ఆపింది. వాళ్లు నన్ను చూసి చాలా ఆనందపడి, 'సర్పంచ్ సాబ్, ఈ సారి మీరు టైటిల్ గెలవండి. మేము మా ఊర్లో ఒక రోడ్డుకే మీ పేరు పెడతాం' అన్నారు." ఈ మాటలు శ్రేయస్‌కు ఎంత గర్వంగా అనిపించాయో ఆయన చెప్పకనే తెలియజేశాడు.ఇంతగా అభిమానుల ప్రేమను పొందిన పంజాబ్ కెప్టెన్, ఇప్పుడు ఫైనల్‌లో ఆర్‌సిబిపై ఘన విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే ఈ సీజన్‌లో మూడు సార్లు ఆరంభించిన రెండు జట్ల మధ్య, %=జదీ% రెండు విజయాలు సాధించగా, పంజాబ్ కింగ్స్ ఒక్కసారి గెలిచింది. ఈ నేపథ్యంలో, పంజాబ్ తమను ఎక్కువగా బాధించిన బెంగళూరును ఫైనల్‌లో ఓడించాలని తహతహలాడుతోంది. ఓ వైపు "సర్పంచ్ సాబ్" అయ్యర్ అద్భుత నాయకత్వంతో పంజాబ్‌కు కొత్త చరిత్రను సృష్టించాలనే లక్ష్యం, మరోవైపు విరాట్ కోహ్లీ నాయకత్వంలో ఆర్‌సిబి తమ దీర్ఘకాలక కలను నెరవేర్చుకోవాలనే ఆశ, ఈ రెండు కలలు తీరే పోరులో ఎవరికి విజయం దక్కుతుందో వేచి చూడాల్సిందే. కానీ ఏది జరిగినా, అభిమానుల ప్రేమ, ఆటగాళ్ల కృషి, మరియు ఈ సీజన్ సృష్టించిన జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్థాయిగా ఉండబోతున్నాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 04-06-25 (4).pmd 8 6/4/2025, 1:31 AM